శ్రీరస్తు

శ్రీ శివ మానస పూజ

శుభమస్తు

శ్రీ శంకరాచార్య విరచితం

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ శివ మానస పూజ - భావార్థముతో -

శివ మానస పూజ - ఇది శ్రీ శంకరాచార్యుల వారి అద్భుతమైన, అసామాన్యమైన స్తోత్రం. భగవత్ పూజలో నిర్దేశించబడిన ఆగమ సంబంధమైన అన్ని విధులను పాటిస్తూ భక్తుడు అత్యంత భక్తి భావంతో భగవంతుని మానసికంగా ఆరాధించడం ఈ స్తోత్రం లోని విశిష్టత.

- - - = - - -

01. రత్నైః కల్పిత మాసనం హిమజలైః స్నానం చ
దివ్యాంబరం
నానారత్న విభూషితం మృగమదా మోదాంకితం చందనమ్।
జాతీచంపక బిల్వపత్ర రచితం పుష్పం చ ధూపం తథా
దీపం దేవ దయానిధే పశుపతే! హృత్కల్పితం గృహ్యతామ్॥

ఓ దేవా! దయాసముద్రా! రత్న ఖచిత సింహాసనము, స్నానమునకు హిమ జలము, దివ్యమైన వస్త్రములు, రత్నములు పొదగబడిన ఆభరణములు, కస్తూరి, చందనము, బిల్వపత్రములు, చంపక పుష్పములు, ధూపము, దీపములను నా మనస్సు ద్వారా అర్పించుచున్నాను. దేవా! స్వీకరించు.

02. సౌవర్ణే నవరత్న ఖండరచితే పాత్రే ఘృతం పాయసం
భక్ష్యం పంచవిధం పయోదధియుతం రంభాఫలం
పానకమ్।
శాకానామయుతం జలం రుచికరం కర్పూర ఖండోజ్జ్వలం
తాంబూలం మనసా మయా విరచితం భక్త్యా ప్రభో! స్వీకురు

నవరత్న ఖచిత బంగారు పాత్రలో పాయసము, పంచ భక్ష్యములు, అరటి పండ్లు, పానకము, శుద్ధజలము, అనేకములైన వంటకములు, వెలుగుచున్న కర్పూరము, తాంబూలములను మానసికంగా అర్పించు చున్నాను. ప్రభూ! స్వీకరించు.

03. ఛత్రం చామర యోర్యుగం వ్యజనకం చాదర్శకం నిర్మలం
వీణాభేరి మృదంగ కాహళకలా గీతం చ నృత్యం తథా।
సాష్టాంగం ప్రణతిః స్తుతిర్బహువిధా హేతత్ సమస్తం మయా
సంకల్పేన సమర్పితం తవ విభో! పూజాం గృహాన ప్రభో!

ఛత్రము, చామరములు, ప్రకాశించు అద్దము, నృత్యము, గీతములు, వీణా, మృదంగ, డమరుక వాయిద్యములు, భక్తిపారవశ్యంతో స్తుతి స్తోత్రములు, నా సాష్టాంగ ప్రణామములు, సమస్తమూ మానసికంగా సమర్పించు చున్నాను. ఓ దేవా! నాపూజను స్వీకరించు.

04. ఆత్మా త్వం గిరిజా మతిః సహచరాః ప్రాణాః శరీరం గృహం
పూజా తే విషయోప భోగరచనా నిద్రా సమాధి స్థితిః।
సంచారః పదయో ప్రదక్షిణ విధిః స్తోత్రాణి సర్వా గిరో
యద్యత్ కర్మ కరోమి తత్తదఖిలం శంభో! తవారాధనమ్॥

శివా! నీవే నా ఆత్మవు. పార్వతీదేవి నా మనస్సు. నా పంచేంద్రియములు నీ సహచరులు. నా శరీరమే నీ ఇల్లు. నా ఇంద్రియ సుఖములు నీ పూజావస్తువులు. నా నిద్రయే సమాధి స్థితి. నా సంచారమే నీ పాదములకు చేయు ప్రదక్షిణలు. నా పలుకులన్నియు నీకు చేయు స్తోత్రములు. నేను చేయు పనులన్నియు నిన్ను ఆరాధించుటయే.

05. కరచరణకృతంవా క్కాయజం కర్మజం వా
శ్రవణనయనజం వా మానసం వాపరాధమ్
విహితమ విహితం వా సర్వమేతత్ క్షమస్వ
జయ జయ కరుణాబ్ధే! శ్రీమహాదేవ! శంభో!॥
జయ జయ కరుణాబ్ధే! శ్రీమహాదేవ! శంభో!॥
శ్రీమహాదేవ! శంభో! శ్రీమహాదేవ! శంభో! శ్రీమహాదేవ! శంభో!

జ్ఞానేంద్రియములతో, కర్మేంద్రియములతో, మనో వాక్కులతో తెలిసి, తెలియక చేసిన అపరాధములన్నిటిని క్షమించుము. ఓ కరుణాసముద్రా! శ్రీమహాదేవా! శంభో! నీకు జయము. నీకు జయము.

– – ॥ శ్రీ శివ మానస పూజ సమాప్తం ॥ – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)

Kiron Type Institute